RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ మంగళవారం 02.06.2026 సంపుటి : 03 సంచిక : 174 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Tuesday 02.06.2026 Volume: 03 Issue 174 Pages 08 Cost 5/



మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110


### తాత్కాలిక ఉద్యోగులూ రిటైర్మెంట్ ప్రయోజనాలకు అర్హులే!

**వారికి కూడా పింఛను ఇవ్వాలి : సుప్రీం**



**న్యూఢిల్లీ, జూన్ 1:** వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలకు సంబంధించి తాత్కాలిక, శాశ్వత ఉద్యోగులలో కొనసాగుతున్న తేడాలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఒకే రకమైన పని చేసే వారి మధ్య భేద భావం చూపవద్దని ప్రభుత్వానికి సూచించింది. తపాలా విభాగంలో కొన్ని దశాబ్దాలపాటు పని చేసి రిటైరైన తాత్కాలిక ఉద్యోగులకు పెన్షన్ ప్రయోజనాలను కల్పించబోమన్న పాట్నా హైకోర్టు తీర్పును పక్కనపెట్టింది. దీర్ఘకాలంపాటు పని చేసిన తాత్కాలిక ఉద్యోగులకైనా సామాజిక భద్రత, పెన్షన్ ప్రయోజనాల వంటి వాటిని నిరాకరించకూడదని ధర్మా సనం అభిప్రాయపడింది. ఈ కేసులో పిటిషన్‌దారులకు 3 నెలల్లో పదవీ విరమణ తాలూకు ఆర్థిక ప్రయోజనాలను అందజేయాలని, జాప్యం జరిగితే ఏడాదికి ఆరు శాతం వడ్డీ చొప్పున లెక్కించి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

# గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట



4లో..

- గూడెల్లో గుడిసెలు లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- సీఎం రేవంత్ రెడ్డి
- కుమరం భీం జిల్లా కొరారి కొత్తగూడలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఇందులో భాగంగా గిరిజనులకు ఇళ్లు కట్టుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని కొత్తగూడ కొరారిలో సోమవారం రెండోవిడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అత్యంత వెనుకబడిన మారుమూల ప్రాంతమనితాను కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో ఉన్న సమయంలోనే ఆదిలాబాద్ అభివృద్ధిపై చర్చ చేశామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగు నింపితేనే రాష్ట్ర అభివృద్ధికి బాటలు పడుతాయనే దృఢ నమ్మకంతో గిరిజనులకు ఇళ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తొలిదఫాలో నాలుగు లక్షల ఇళ్లు మంజూరు చేయగా, కొంత మంది గిరిజన పెద్దలు నాగోబా జాతర సందర్భంగా తన వద్దకు వచ్చి గిరిజన గూడెల్లోని గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు సరిపోవటం లేదని పేర్కొన్నట్టు తెలిపారు. వెంటనే 21వేల ఇళ్లను ప్రత్యేకంగా గిరిజనుల కోసమే మంజూరు చేసినట్టు ప్రకటించారు. గిరిజన గూడెల్లో ఇళ్లు లేని గిరిజనులు ఉండరాదన్న ఉద్దేశంతో అందరికి ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇందు కోసం ఐటీడీఏ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షించాలని మంత్రికి సూచించారు. గిరిజన గూడెల్లో గుడిసెలనేవి లేకుండా, అందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్టు హర్షద్వానాల మధ్య సీఎం ప్రకటించారు.

# బీజేపీతో ఒప్పందంతోనే పవన్ సభ

- తెలంగాణ రాష్ట్రంలో విద్వేషాలు పెంచుతున్నారు
- క్షమాపణ చెప్పాకే తెలంగాణలో నవనిర్మాణ సభ నిర్వహించాలి
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజం

**హుస్నాబాద్‌టౌన్, జూన్ 1:**

తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ బీజేపీతో లోపా యికారి ఒప్పందం చేసుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలం గాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పవన్‌కల్యాణ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడితే 11రోజులు భోజనం చేయలేదని చెబుతూనే తెలంగాణపై మొసలి కన్నీరు కారుస్తున్నారని పవన్‌పై విరుచుకుపడ్డారు. బీజేపీ నుంచి రెమ్యునరే షన్‌తీసుకోకుండా ఇక్కడకు రాలేదని కొండ గట్టు అంజన్న స్వామిపై ప్రమాణం చేసి చెప్పే ధైర్యం ఉందా అని నిలదీశారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన పవన్‌కల్యాణ్ తెలంగాణ అవిర్భావ దిన సభరోజున నవనిర్మాణ సభను ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. డబ్బులు ఇస్తే ఎలాంటి నటననైనా చేసే పవన్‌కల్యాణ్ తెలంగాణపై నోరుపారేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే నవనిర్మాణ సభను నిర్వహించాలని డిమాండ్ చేశారు.బీజేపీకి తెలంగాణను తాకట్టుపెట్టేందుకే నవనిర్మాణ సభను ఇక్కడ నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ ద్వేషి పవన్‌కల్యాణ్ విద్వేష రాజకీయాలు చేస్తే సహించేదిలేదని, బీజేపీ పప్పులు ఇక్కడ ఉడకవనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుంటే మాట్లాడకుండా తెలంగాణపై విషం కక్కుతున్నాడని విమర్శించారు. తక్షణమే తెలంగాణ ప్రజలకు పవన్‌కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేశారు.



# ఢిల్లీలోనే తేల్చుకుంటా

**పశ్చిమబెంగాల్‌లో 'పోలీస్ రాజ్యం' మమతా బెనర్జీ**

**కోల్‌కతా:** టీఎంసీ సీనియర్ నేతలపై జరిగిన దాడులపై నిరసన తెలిపేందుకు తమ పార్టీకి పోలీసులు అనుమతి నిరాకరించినట్టు ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో 'పోలీస్ రాజ్యం' నడుస్తోందని అన్నారు. మంగళవారంనాడు తాము చేపట్టనున్న నిరసన దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరిస్తే ఢిల్లీ వెళ్లి ఒంటరిగానే తాను నిరసన తెలుపుతానని చెప్పారు.పార్టీ కార్యకర్తలు, మద్దతు దారులతో సోమవారంనాడు వర్చువల్ సమావేశంలో మమతా బెనర్జీ మాట్లాడారు. 'కోల్‌కతాలోని రాణి రష్మోని రోడ్డులో మంగళవారంనాడు నిరసన చేపట్టేందుకు పోలీసుల అనుమతి కోరాం. అందుకు పోలీసులు నిరాకరించారు. రాజకీయ దురుద్దేశంతోనే అనుమతి నిరాకరించారు. అయినప్పటికీ ఆందోళన ఆపేది లేదు. అవసరమైతే ఢిల్లీలో నిరసనకు కూర్చుంటాను. రాణి రష్మోని రోడ్డు అంతా క్లియర్‌గా ఉంది. కేవలం 100 మందితో నిరసన చేపట్టాలనుకున్నాం. పోలీసులకు లెటర్ కూడా ఇచ్చాం. అక్కడ అనుమతించకుంటే మరో వేదిక సూచించాలి. అంతేకానీ అనుమతి నిరాకరిస్తామంటే ఢిల్లీలోనే ఒంటరిగా నిరసన సాగిస్తా' అని అన్నారు.దాడులతో టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, కల్యాణ్ బెనర్జీని చంపేందుకే ప్రయత్నించారని, రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని, ఒక పద్ధతి ప్రకారం టీఎంసీ రాజకీయ కార్యకలాపాలను అడ్డుకుంటోందని బీజేపీపై మమత విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో చట్టబద్ధ పాలన లేకుండా పోయిందన్నారు. పార్టీ కార్యకర్తలను సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు కానీ, ఇళ్ల నుంచి బయటకు రావడానికి కానీ అనుమతించడం లేదని



ఆరోపించారు. 'వాళ్లు 2,500 పార్టీ కార్యాల యాలను ధ్వంసం చేశారు. ఈద్గాలు సీజ్ చేశారు. మిషనరీ సంస్థలను మూయించారు. పార్టీ సమావేశాల్లో పాల్గొంటే తప్పుడు ఆయుధాల కేసు, నార్కోటిక్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు' అని మమత ఆరోపణలు చేశారు. డబ్బుతో కొంతమంది ఎంపీలనో, ఎమ్మెల్యేలనో ప్రలోభపెట్టగలరేమో కానీ అంతకంటే ఏమీ చేయలేరని, టీఎంసీ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో జనసేన సభకు అనుమతి నిరాకరణ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ నిర్వహించాలనుకున్న 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు పోలీసులు అనుమతి నిరాకరించారు. జనసేన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేడు జూన్ 2న హైదరాబాద్‌లో ఈ సభను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే శాంతి భద్రతల పరిస్థితులు, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సభ నిర్వహణకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని సమాచారం. దీంతో సభ నిర్వహణపై ఉత్కంఠ నెలకొనగా, అనుమతి కోసం జనసేన పార్టీ న్యాయ స్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్ల స్వాధీనం

## సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్



జనోదయ : హనుమకొండ

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, బాలసముద్రం ప్రాంతంలోని ఏకశిలా పార్క్ వెనుక భాగంలో గల ఆకుల శ్రీనివాస్‌కు చెందిన కిరాణా దుకాణంలో సుబేదారి పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు రూ. 23,000 విలువైన ప్రభుత్వ నిషేధిత అంబర్ ప్యాకెట్లు, గుట్కా ప్యాకెట్లు అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ప్రభుత్వంచే నిషేధించబడిన గుట్కా, అంబర్ వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, నిల్వలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్, ఎస్ఐ పాణి, కానిస్టేబుల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల అంతిమ సంస్కారాల కోసం ప్రత్యేక వసతుల ఏర్పాటుకు చర్యలు



జనోదయ : హనుమకొండ

సుదూర ప్రాంతాల నుండి జీవనోపాధి కోసం వరంగల్ మహానగరానికి వచ్చి కిరాయి ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమస్యను గుర్తించిన అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనిత రెడ్డి విషయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సమస్యను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్,కూడ సంబంధిత అధికారులతో కలిసి పద్మాక్షి శివ ముక్తి ధామ్ స్థలాన్ని పరిశీలించారు. నిరుపేదలు, వలస కార్మిక కుటుంబాలు తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పుల్లూరి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవావేత్త అనిత రెడ్డి, పలువురు స్వచ్ఛంద సేవకులు పాల్గొని తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ఈ వసతులు అందుబాటులోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరట కలుగుతుందని ,తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుంది

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

## ఇందిరమ్మ ఇండ్లు, గ్రామపంచాయతీ భవనాల ప్రారంభం



జనోదయ : కాటారం

ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు ఉండదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. సోమవారం కాటారం మండలం దన్వాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని,గ్రామపంచాయతీ భవనం నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి మండలం రాజారం కొత్తపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి, ఎంపీ



జనోదయ : చెన్నూర్

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని రాజారం, కొత్తపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా నిర్మించిన ఇళ్లను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఇంటి యజమానులను అభినందిస్తూ కొత్త గృహాల్లో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నాం అని తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ సొంతింటి కల నెరవేరినప్పుడు కుటుంబాల్లో కనిపించే ఆనందమే మాకు సంతోషాన్ని ఇస్తుంది. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోటపల్లి మండలం పిన్నారం గ్రామశీలో బోర్‌వెల్ ప్రారంభించిన మంత్రి వివేక్ మరియు ఎంపీ



జనోదయ : చెన్నూర్

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కలిసి కొత్తగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను ప్రారంభించారు. గ్రామంలో కొంతకాలంగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొనడంతో స్థానికులు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. బోర్‌వెల్ ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తీరనున్నాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ, గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# త్వరలో సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలు

**వరంగల్ వైద్యరంగ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది**

**ప్రజలకు అత్యున్నత ప్రమాణాల వైద్య కేంద్రంగా నిలుస్తుంది**

**80-90 శాతం పూర్తయిన పనులు**

**వైద్యంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలు**

**ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**



జనోదయ : ఎంజీఎం జంక్షన్

త్వరలో వరంగల్ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నదని, ఆసుపత్రి వరంగల్ వైద్యరంగ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని, ప్రజలకు అత్యున్నత ప్రమాణాల వైద్య సేవలు అందించే కేంద్రంగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతి, వైద్య పరికరాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, రోగులకు కల్పించనున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని మొదటి, రెండో అంతస్తులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ..సుమారు 19.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర వైద్యరంగంలోనే ఒక ప్రతిష్టాత్మక సంస్థగా అవతరించబోతోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం 2022లో ప్రారంభమైనప్పటికీ అనంతర కాలంలో పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదన్నారు. అయితే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం ప్రత్యేక చొరవ తీసుకుని అదనపు నిధులు మంజూరు చేయడంతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. 80 నుండి 90 శాతం పనులు పూర్తి..ప్రస్తుతం నిర్మాణ పనులు దాదాపు 80 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. ఆసుపత్రికి అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలలో ఎం ఆర్ ఐ స్కాన్ మినహా దాదాపు అన్ని పరికరాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని, చాలా పరికరాల ఇన్‌స్టలేషన్ పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇంటీరియర్ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే అన్ని విభాగాలు సిద్ధమవుతాయని తెలిపారు. నిర్మాణ నాణ్యత విషయములో ఎలాంటి రాజీ లేదు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదనే ఉద్దేశంతో సంబంధిత కాంట్రాక్టర్లతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు..వరంగల్ సూపర్ మల్టీస్పెషాల్టి ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేద ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలు చేరువవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అనేక ప్రత్యేక వైద్య సేవలు ఇకపై వరంగల్‌లోనే అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకే కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. వైద్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు..ఆసుపత్రి ద్వారా వైద్య సేవలతో పాటు స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు. వైద్య సేవల కోసం అత్యుత్తమ ప్రతిభ కలిగిన వైద్యులను నియమించే ప్రక్రియ కొనసాగుతోందని, కింది స్థాయి ఉద్యోగాల భర్తీలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఆనాడు రూ.1100 కోట్ల ప్రాజెక్టు ప్రకటించడం గొప్ప విషయంగా భావించినప్పటికీ, ఆస్తులను తాకట్టు పెట్టే పరిస్థితులు రావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి




**కోటపల్లి సర్పంచ్ ఆలూరి సంపత్**

జనోదయ : ఆర్ సి చెన్నూర్

యువత చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోటపల్లి సర్పంచ్ ఆలూరి సంపత్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఎన్విరాన్‌మెంట్ వీక్ కార్యక్రమాల సందర్భంగా అటవీ శాఖ అధికారులతో కలిసి యువత కోసం ఏర్పాటు చేసిన వారం రోజుల వాలీబాల్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆలూరి సంపత్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు మంచి వేదికగా నిలుస్తాయని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం అటవీ శాఖ అధికారులతో కలిసి సర్పంచ్ ఆలూరి సంపత్ వాలీబాల్ ఆడి యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

## పేదోడి సొంతింటి కలను సాకారం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



జనోదయ : గోదావరిఖని

రామగుండం నియోజకవర్గంలోని బసంత్ నగర్, పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి, గోలివాడ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో సోమవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు గౌరవప్రదమైన జీవనం గడపడానికి ఇలాంటి సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో అనేక కుటుంబాలు శాశ్వత నివాస సౌకర్యాన్ని పొందుతున్నాయని, భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆరూరి రమేష్

**జనోదయ: వరంగల్:** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సోమవారం ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలతో పాటు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబ్బ శ్రీనివాస్ తల్లి దుబ్బ వీరలక్ష్మి ఇటీవల మృతి చెందగా సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కాశిబుగ్గలోని శ్రీనివాస్ నివాసానికి చేరుకుని వీరలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బాలాజీ నగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పస్తం యాదగిరి, సుందరయ్య నగర్‌కు చెందిన జావిద్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఏనుమాముల ప్రాంతానికి చెందిన పార్టీ నాయకుడు సౌరం జీవశాస్త్రి తల్లి కమలమ్మ ఇటీవల మృతి చెందగా జీవశాస్త్రిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.



కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మార్గదర్శకాలు రాకముందే....

# 'చేయూత'లో చేతివాటం

**- పెన్షన్‌ల మంజూరులో దళారుల దందా**

**- దరఖాస్తుతో పాటు డబ్బులు డిమాండ్**

**- కొంతమంది కార్పొరేటర్ల అవినీతి వ్యాపారం**

**- కొత్త పెన్షన్ రావాలంటే ఖర్చులకని వసూళ్లు**

**(జనోదయ – గోదావరిఖని)**

'ఆలులేదు సూలు లేదు... కొడుకు పేరు సోమలింగం' అన్నట్టు తయారైయ్యింది కొత్త పెన్షన్ ల దరఖాస్తు తీరు. ప్రభుత్వం ఇంకా మార్గదర్శకాలను ప్రకటించక ముందే 'చేయూత'లో చేతివాటం మొదలయ్యింది. కొత్తగా వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్యాప్య పెన్షన్ కొరకు గత బడ్జెట్ లో నిధులు కేటాయించింది. 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్‌లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మొదటగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న కొత్త వారికి పెన్షన్‌లు మంజూరు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. కాని వాటికి సంబందించిన మార్గదర్శకాలను అధికారికంగా ఇప్పటికి విడుదల చేయలేదు. ఇదిలావుంటే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కొత్త పెన్షన్ దరఖాస్తుల కొరకు కౌంటర్ తెరిచారు. ఇదే కొంత మంది దళారులకు వరంగా మారింది. డివిజన్ లలో పెన్షన్ రాని వారీ నుంచి మీకు పెన్షన్ ఇప్పిస్తాం... దరఖాస్తుతోపాటు అన్ని మేమే చూసుకుంటామని అమాయకుల నుంచి డబ్బులు గుంజుతున్నారు. డబ్బులు ఇవ్వక పొతే పెన్షన్ రాదని బెదిరిస్తున్నారు. ఒక్క దరఖాస్తుదారుని నుంచి రూ. 5 వేల నుంచి 10 వేల వరకు వసూలు చేస్తున్నారు.

అయితే ఇలా వసూలు చేస్తున్న వారిలో కొంత మంది కార్పొరేటర్లు ఉండడం గమనార్హం. కొంతమంది కార్పొరేటర్లు నేరుగా డబ్బులు వసూలు చేస్తుండగా, మరి కొంత మంది వారీ అనుచరులతో డబ్బులు వసూలు చేయూస్తున్నారు. డబ్బులు ఇచ్చినట్టు ఎవరికీ చెప్పవద్దని, ఒక వేల చెబితే పెన్షన్ రాకుండా చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో దరఖాస్తు దారులుకూడ ఈ విషయాన్ని బయటికి పొక్కనీయడం లేదు. అంతే కాక కొంత మంది కార్పొరేటర్లు మా డివిజన్‌కు ఇంత కోట వచ్చిందని వారికీవారే ఓ చిట్టా తయారు చేసుకుని డబ్బులు ఇచ్చిన వారి పేర్లు అందులో రాసుకుని వేలకువేలు డబ్బులు గుంజుతున్నారు. ఇది తెలియని అమాయక ప్రజలు తమకు పెన్షన్ వచ్చినట్టేనని తెగ సంబుర పడుతున్నారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రజాప్రతినిధి, కమిషనర్ పెన్షన్ విధివిధానాలపై స్పష్టత ఇవ్వాల్సిన



అవసరం ఎంతైనా వుంది.

# గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట

**- సీఎం రేవంత్ రెడ్డి**

**- కుమరం భీం జిల్లా కొరారి కొత్తగూడలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం**

**ఆసిఫాబాద్, జూన్ 1 :** రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఇందులో భాగంగా గిరిజనులకు ఇళ్లు కట్టుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని కొత్తగూడ కొరారిలో సోమవారం రెండోవిడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అత్యంత వెనుకబడిన మారుమూల ప్రాంతమనితాను కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో ఉన్న సమయంలోనే ఆదిలాబాద్ అభివృద్ధిపై చర్చ చేశామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగు నింపితేనే రాష్ట్ర అభివృద్ధికి బాటలు పడుతాయనే దృఢ నమ్మకంతో గిరిజనులకు ఇళ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తొలిదఫాలో నాలుగు లక్షల ఇళ్లు మంజూరు చేయగా, కొంత మంది గిరిజన పెద్దలు నాగోబా జాతర సందర్భంగా తన వద్దకు వచ్చి గిరిజన గూడెల్లోని గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు సరిపోవటం లేదని పేర్కొన్నట్టు తెలిపారు. వెంటనే 21వేల ఇళ్లను ప్రత్యేకంగా గిరిజనుల కోసమే మంజూరు చేసినట్టు ప్రకటించారు. గిరిజన గూడెల్లో ఇళ్లు లేని గిరిజనులు ఉండరాదన్న ఉద్దేశంతో అందరికి ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇందు కోసం ఐటీడీఏ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షించాలని మంత్రికి సూచించారు. గిరిజన గూడెల్లో గుడిసెలనేవి లేకుండా, అందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్టు హర్షధ్వానాల మధ్య సీఎం ప్రకటించారు. గిరిజన గూడెం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. వచ్చే ఏడాది కల్లా అంతా ఇళ్లు కట్టుకోవాలని, మళ్లీ గృహ ప్రవేశానికి వస్తానని తెలిపారు. ప్రస్తుతం గిరిజనులు సంబరం చూస్తుంటే దసరా పండుగకు వచ్చినట్టు ఉందని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్య ఎంతో అవసరమని, ఆదివాసీ గిరిజనులు తమ పిల్లలను తప్పకుండా చదివించుకోవాలని, ఉన్నతస్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తమ సంపాదనను పొదుపు చేసుకోవాలని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. అంతకు ముందు కొలాం కోరారి గ్రామపంచాయతీలోని కొత్తగూడ గ్రామంలోని సిడాం కన్నీబాయి, టేకం పగ్గుబాయి, ఆత్రం పోచుబాయిలకు చెందిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి



కుటుంబసభ్యులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. అనంతరం గ్రామంలోని షియర్ వాల్ సాకేంతికతతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

**- ఎంత కష్టం వచ్చినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఆపటం లేదు**

కుమురం భీం సాక్షిగా గిరిజన గూడెలను అభివృద్ధి చేసేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పాలమూరు జిల్లాకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో ఉమ్మడి ఆదిలాబాద్‌కు కూడా అంతే ప్రాధాన్యం ఉంటుందని ప్రకటించారు. జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది ప్రకటించారు. తండాల్లో గూడెల్లో ఉండే అందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని అందుకుగానూ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రికి జూపల్లి కష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్వహణలో ఆర్థిక సమస్యలున్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి డబ్బులు నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఆదివాసీ బిడ్డల గౌరవం పెంచేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. గతంలో పనులు మొదలు పెట్టి, ఆపేసిన వారికి కూడా ఈ సారి ఇందిరమ్మలో చోటు కల్పిస్తామన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రకటించారు. కానీ మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ముందుకు రావటం లేదని తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మహారాష్ట్ర సీఎం తమతో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మిస్తే లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఎత్తిపోతలు లేకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నీరందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈవిషయంలో త్వరలోనే ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఈ ప్రాంత వాసులంతా కూడా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇక కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పండించిన పంటలను కొనుగోలు చేయాల్సేందనని ప్రకటించారు. ఇప్పటికే 75లక్షల క్వింటాళ్ల వడ్లను కేంద్రం కొనసాల్సిందేని చెప్పారు. మొక్కలు, జొన్నలు కొనాలని పేర్కొన్నారు. లేదంటే జూన్ 15 తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రూ. 112.14 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, సీతక్క, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎంపీ గడ్డ ం వంశీ, రాజ్యసభ సభ్యుడు ఎం.నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేంసాగర్‌రావు, కోవలక్ష్మి, హరీష్‌బాబు, వెడ్మ బొజ్జు, కలెక్టర్ హరిత పాల్గొన్నారు.